COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 9 ఏప్రిల్ , 2023.

# దళితులు, గిరిజనులపై దాడులను అరికటేట్టేందుకు ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరిపించాలని ఏప్రిల్ 11న మండుటెండలో వి.శ్రీనివాసరావు "పూలే దీక్ష"

రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ జ్యోతిబాపూలే 196వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 11వ తేదీ గుంటూరులో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో మండుటెండలో "పూలే దీక్ష" జరుగుతుంది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారు. మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు, ప్రజలు ఈ దీక్షకు మద్దతు తెలిపి జయప్రదం చేయాలని కోరుతున్నాము.

రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై దాడులు, హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. కడపలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ అచ్చన్న హత్య కేసు, కాకినాడ జిల్లా శృంగవృక్షంలో దళిత యువకుడి హత్య, నెల్లూరు జిల్లా దగదర్తి మండలంలో దళితునిపై దాడులు, ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ హత్య, వాకపల్లి గిరిజన మహిళలకు జరిగిన అన్యాయం తార్కాణాలుగా ఉన్నాయి. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం నిందితులకే కొమ్ము కాస్తున్నాయి. దళిత, గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి. ఈ ఘటనలపై ఉన్నతస్థాయి న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తుంది.

ఈ దాడులను అరికట్టాలని, ఎస్సీ, ఎస్టీలకు రక్షణగా ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ సామాజిక విప్లవకారుడు జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా జరుగుతున్న దీక్షలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారు. ఈ దీక్షను జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము.

J. Jayaram
(జె.జయరాం)
ఆఫీసు కార్యదర్శి